క్లుప్తంగా

పాఠశాలకు విరాళం



ఆత్మకూర్: మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాల అభివృద్ధికి దాతలు విరాళాన్ని అందించినట్లు పాఠశాల హెచ్‌ఎం దోమ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం గ్రామానికి చెందిన వీపీపీ వెంకట్రాంరెడ్డి కుమారుడు పాండురంగారెడ్డి, కోడలు హరితారెడ్డి పాఠశాలలో వివిధ అభివృద్ధి కార్యాక్రమాల నిమిత్తం రూ.20వేలు అందజేశారన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనిస్తూ అభివృద్ధికి తోడ్పాటునిస్తున్న గ్రామస్తులకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



మదనాపురం: అంగన్‌వాడీ ఉద్యోగులను సత్వరమే ప్రభుత్వం రెగ్యులర్ చేసి కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం జిల్లా అధ్యక్షురాలు శారద, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, అంగన్‌వాడీ టీచర్లు తారమ్మ, అరుణ, పుష్ప, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

కుష్టును నిర్మూలిద్దాం



ఆత్మకూర్: కుష్టు నిర్మూలనకు అందరూ కలిసి రావాలని, వ్యాధి వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, కార్యదర్శి నస్రీన్‌బేగం అన్నారు. సోమవారం మండలంలోని కత్తేపల్లిలో గ్రామ సభను ఏర్పాటుచేసి కుష్టు వ్యాప్తి, నివారణ గురించి అవగాహన కల్పించారు. ఆత్మకూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను ఇస్తున్నారని, అనుమానితులు పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అనంతరం కుష్టువ్యాధి నిర్మూలనకు కలిసి రావాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటమ్మ, ఆశావర్కర్ లావణ్య, అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఫీల్డ్‌అసిస్టెంట్ మహేష్, గ్రామస్తులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యకు డిమాండ్



వనపర్తి క్రైం: గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కల్పన డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ షాకీర్‌హుస్సేన్‌కు బీజేపీ మహిళా మోర్చ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ గవర్నర్ తమిళిసై పై కౌశిక్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సమాజానికి సిగ్గుచేటని, మహిళల పట్ల సంస్కారం లేని అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళ మోర్చ కార్యదర్శి జ్యోతి, నాయకురాలు సరోజ, పుష్ప, శిరీష, సరిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

భోజనం నాణ్యతగా అందించాలి

పాన్‌గల్: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని చింతకుంట ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, విద్యార్థుల సామర్థ్యాలు, ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను వారు పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నారాయణ, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలి

పాన్‌గల్: ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కాకం బాలస్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న రేషన్‌కార్డుల దరఖాస్తులను పరిశీలించి నూతన కార్డులు మంజూరు చేయాలని, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టుల భర్తీ, 57ఏళ్లు నిండిన వారికి పింఛన్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో రాముడు, శంకరయ్య, శ్రీనివాసులు, కాకంరాముడు పాల్గొన్నారు.

అంధత్వ రహిత సమాజమే లక్ష్యం



మస్తీపురంలో కంటివెలుగు శిబిరంలో పాల్గొన్న వైద్యులు

అమరచింత: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ దీపిక అన్నారు. మండలంలోని మస్తీపురంలో సోమవారం కంటి వెలుగు శిబిరానికి వచ్చిన వారికి కంటి పరీక్షలను నిర్వహించారు. మస్తీపురంలో మూడో రోజు 220 మందికి పరీక్షలు నిర్వహించగా 17 మందికి కంటి అద్దాలు అందించారు. కంటి శస్త్ర పరీక్షలకు 11 గుర్తించినట్లు డాక్టర్ దీపిక తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు సత్యమ్మ, సురేందర్‌గౌడ్, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: కంటివెలుగు కార్యక్రమంలో అధికారులు సూచించిన విధంగా ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఆయన తాడిపర్తి, గోపాల్‌పేటలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాలను పరిశీలించారు. ఇప్పటి వరకు చేసిన పరీక్షలు, అద్దాల పంపిణీ, ఆపరేషన్ కోసం సిఫార్సు చేసిన వారి వివరాలు రికార్డు చేశారా లేదా అని ఆరా తీశారు. ఆయనతో పాటు డాక్టర్ కృష్ణకుమారి, క్లైవెన్‌మార్క్ , సిబ్బంది ఉన్నారు.

565 మందికి కంటి పరీక్షలు

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు అన్నారంతండా, మాందాపూర్ గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం 565 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. 64 మందికి కంటి అద్దాలు, 29 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం సిఫార్సు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశామన్నారు.



మామిడిమాడలో..

182 మందికి..

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): మండలంలోని శేరుపల్లి పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో 182 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 11 మందికి రీడింగ్ అద్దాలను పంపిణీ చేశారు. తొమ్మిది మందికి కావల్సిన అద్దాల తయారీకి పంపిచామన్నారు. 10 మందికి ఆపరేషన్ కోసం రిఫర్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పవన్‌కుమార్, ప్రియాంక, సూపర్‌వైజర్ సత్యమ్మ, ఏఎన్‌ఎం అనురాధ పాల్గొన్నారు.



తాడిపర్తిలో..

374 మందికి..

ఖిల్లాఘనపురం: మండలంలోని రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం మొత్తం 374 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ సౌజన్యలత తెలిపారు. ఖిల్లాఘనపురం పీహెచ్‌సీ పరిధిలోని సోళీపురంలో 204 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 34 మందికి అద్దాలు అందించారు.

రైతులకు సమగ్ర చట్టం తీసుకురావాలి



మాట్లాడుతున్న కృష్ణ

ఆత్మకూర్: రైతుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకొచ్చి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అఖిలభారత ప్రగతిశీల రైతుకూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణ, జిల్లా అధ్యక్షుడు రాజన్న అన్నారు. సోమవారం ఆత్మకూర్‌లోని మార్కెట్‌యార్డు ఆవరణంలో సంఘం జిల్లా సాధారణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అధిక శాతం వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, రైతుల చట్టాలు అమలు కావడం లేదని వాపోయారు. రైతు చట్టాల రద్దు కోసం 400 రోజుల పాటు, చలికి, వర్షానికి తట్టకుని పోరాటం చేస్తే కేంద్రం దిగివచ్చిందని, అదేస్ఫూర్తితో రైతులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడంతో పాటు కల్తీ మందులను అరికట్టి తయారీదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాజు, ప్రసాద్, వెంకటన్న, చింతలన్న, సామేలు, వెంకటేష్, మణివర్ధన్, ఆశన్న, గాలెన్న, భీమన్న, మహిమూద్, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

మదనాపురం: రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర విజయవంతంగా ముగిస్తున్న నేపథ్యంలో సోమవారం మండలంలోని దుప్పల్లి మహబుబ్‌సుబాని దర్గాలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని, సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్, మల్లెపల్లి చిన్నారెడ్డి, అంజాద్ అలీ, ఖాజా మైనుద్దీన్, రామచంద్రయ్య, చాంద్‌పాషా, దర్గాకాడి నారాయణ చాందు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

కొత్తకోట: రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడోయాత్ర విజయవంతం అయిన సందర్భంగా సోమవారం రాత్రి కొత్తకోట చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ప్రశాంత్ మాట్లాడుతూ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు. దేశంలో మార్పు రావడం కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చీర్ల నాగన్నసాగర్, మేస్త్రీ శ్రీను, బీచుపల్లి యాదవ్, రాములుయాదవ్, మోహన్‌రెడ్డి, రాములుసాగర్, లక్ష్మయ్య, సలీంఖాన్, ముజీబ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఉన్నత చదువులపై దృష్టి సారించాలి



గైడ్‌లను పంపిణీ చేస్తున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి

అమరచింత: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలను సాధించేందుకు ఉన్నత చదువుల్లో రాణించాలని వీజేఆర్ ఫౌండేషన్ చైర్మన్, మక్తల్ బీఆర్‌ఎస్ నాయకుడు వర్కటం జగన్నాథ్‌రెడ్డి సూచించారు. మండలంలోని మస్తీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుకుంటున్న విద్యార్థులకు వీజేఆర్ ఫౌండేషన్ ద్వారా ఆల్‌ఇన్‌వన్ గైడ్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, పాఠశాలలో మౌలిక వసతులను కల్పించడానికి తమ సంస్థ ద్వారా కృషి చేస్తున్నామన్నారు.పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించడం, అదనపు గదుల నిర్మాణానికి ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీనివాసులు, ప్రదానోపధ్యాయుడు అగ్రిప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సామగ్రి అందజేత

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లితండాలో ఇటీవల ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం అయిన చిలుకమ్మ కుటుంబానికి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ఖాజా కుత్బుద్దీన్ ఆధ్వర్యంలో పంపిన సామగ్రిని సోమవారం తండా సర్పంచ్ శాంతమ్మ, రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు బాధిత కుటుంబానికి అందజేశారు. వంట సామగ్రి, దుప్పట్లు, దుస్తులు, నిత్యావసర సరుకులు, గుడిసెపై కప్పేందుకు కవరును అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా వైస్ చైర్మన్ కలాంబాష, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్యనాయక్, వలంటీర్లు మహమ్మద్‌బాష, గోవింద్‌నాయక్ పాల్గొన్నారు.

గాంధీ చూపిన మార్గంలో నడుద్దాం



వనపర్తిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వనపర్తి టౌన్: అహింసే మన మార్గమని అదే మహాత్ముడి ఆయుధమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్‌చందర్, ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాశ్ అన్నారు. మహాత్ముడి ఆశయం ప్రపంచమంతా పాటిస్తోందని పేర్కొన్నారు. మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో గాంధీ విగ్రహానికి, పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఓబీసీ చైర్మన్ కోట్ల రవి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు కమ్మర్ మియా, కౌన్సిలర్ బ్రహ్మం, మన్నెంకొండ, దివాకర్, రాగి అక్షయ్, రామ్ చరణ్, జానకి రాములు, నాగన్న, చరణ్, టీజేఏసీ, ప్రజా సంఘాల ప్రతినిధులు కవి గిరిరాజాచారి, విభూది ఈశ్వర్, దప్పు నాగరాజు, వెంకటేశ్వర్లు, బాలస్వామి నాయుడు, దేవన్న నాయుడు, పరమేశ్వరాచారి, సత్యం చారి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మహాత్మగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ సంయుక్త కార్యదర్శి కేశం నాగరాజుగౌడ్, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ మహంకాళీ విష్ణు, శ్యాం, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులుగౌడ్, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌ఏ రాజు, నాగభూషణంగౌడ్, బాలరాజ్, కమలాకర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: సామాజిక కార్యకర్త కమ్మరి గోపి, కాంగ్రెస్ పార్టీ జిల్లా దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో వేరు వేరుగా తెలంగాణ తల్లి చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి, తహసీల్దార్ కార్యాలయం వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సామ్యనాయక్, గోండ్ల రాంచంద్రయ్య, గణేష్, పల్లాటి శ్రీనివాసులు, చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు బాల్‌రాజు, అనిల్‌కుమార్, లింగస్వామి, శేఖర్, అజీమ్, ప్రతాప్, యాదయ్య, రవి, శ్రీను, తిరుపతయ్య, నాగేష్, నాగరాజు, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల దినోత్సవం

మండలంలో సోమవారం అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, ఆస్పత్రి తదితర ప్రాంతాల్లో అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు 2 నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో మండల రైతు సంఘం కోఆర్డినేటర్ వెంకటేశ్వర్‌రావు, మండల వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శరత్, పీహెచ్‌ఎన్ విమల, ఎంపీహెచ్‌ఈఓ నర్సింహులు, కిషోర్‌కుమార్, ఎల్‌టీ నందు, ఏఎన్‌ఎం నాగలక్ష్మి, శంకరమ్మ, మాధవి పాల్గొన్నారు.

ఆత్మకూర్: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు.

పాన్‌గల్: భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలు మరువలేనివి అని తహసీల్దార్ ఏసయ్య అన్నారు. సోమవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయం సిబ్బందితో కలిసి అమర వీరులను స్మరించుకొని మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ తిరుపతయ్య, ధరణి ఆపరేటర్ జగదీశ్, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: స్థానిక చౌరస్తాలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బోయేజ్, కృష్ణారెడ్డి, కౌన్సిలర్ చీర్ల నాగన్న సాగర్, మేస్త్రీ శ్రీను, దన్వాడ బాలస్వామి, శివరాములు, మాసన్న, బీచుపల్లియాదవ్, రాములుసాగర్, సలీంఖాన్, లక్ష్మయ్య, రాములుయాదవ్, ప్రసాద్, రవిందర్‌రెడ్డి, కుర్మన్న ఉన్నారు.

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్లస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, రాముడు యాదవ్, హఫీజ్, ఆశన్న, వడ్డే రామకృష్ణ, మదిలేటి, నవీద్, అశోక్‌కుమార్, తిరుపతయ్య, పురుషోత్తం యాదవ్, కుమ్మరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హజీమలంగ్ బాబా ఉర్సు



చాదర్‌ను దర్గాషరీఫ్‌కు సమర్పిస్తున్న నాగరాజుగౌడ్ తదితరులు

అమరచింత: మండలంలోని మస్తీపురం గుట్టల్లో వెలసిన శ్రీ సయ్యద్‌షా హజీమలంగ్ బాబా ఉర్సు సోమవారం కనులపండువగా జరిగింది. గ్రామ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్గా వద్ద కందూర్ నిర్వహించి మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి ఏడాది జనవరి చివరి వారంలో ఉర్సు నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ అని పీఠాధిపతి ముర్షద్ మైనోద్దీన్ తెలిపారు. హజీమలంగ్ బాబాను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగరాజుగౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్ భక్తిశ్రద్ధలతో చాదర్‌ను సమర్పించి మొక్కును తీర్చుకున్నారు. సర్పంచ్ సుజాత దర్గా షరీఫ్‌కు వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

బీజేపీ కార్యకర్తపై దాడి సరికాదు

కొత్తకోట: చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తిలో బీజేపీ కార్యకర్తపై దాడి చేసిన బీఆర్‌ఎస్ నాయకులకు వ్యతిరేకంగా శనివారం కొత్తకోట చౌరస్తాలో బీజేపీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ కార్యకర్త రాము డబుల్‌బెడ్ రూంల విషయంలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం ఇష్టంలేని బీఆర్‌ఎస్ కార్యకర్తలు రాముపై దౌర్జన్యం చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రోత్బలంతోనే బీఆర్‌ఎస్ కార్యకర్తలు రెచ్చిపోతున్నారని ఆయన ఆరోపించారు. ఆందోళనలో బీజేపీ నాయకులు రాసమోని సాయిరాం, సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, లచ్చగౌడ్, నవీన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, చీర్ల నరసింహ, రాఘవేందర్‌గౌడ్, కొమ్ము సురేష్, పీజీ మహేష్, మండ్ల రాములు, విక్రమ్‌గౌడ్, శ్యాం, నితిన్, ఆశోక్, వివేక్, రవి, సందీప్, సన్నీ, కిరణ్, స్వామిమూర్తి, శ్రీను, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



ఆత్మకూర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం దంపతులు

ఆత్మకూర్/అమరచింత: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఆత్మకూర్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరచింతలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్యకర్తలు భారీ కాన్వాయ్‌తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే అయ్యానని తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు పాటుపడుతున్నానని తెలిపారు. ఈ సందర్భంగా అమరచింత, ఆత్మకూర్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఎమ్మెల్యే దంపతులకు భారీ గజమాలతో సత్కరించారు. కరీంనగర్‌కు చెందిన ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శణ విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపీపీలు బంగారుశ్రీను, డాక్టర్ చుక్క మాలతి, జెడ్పీటీసీలు శివరంజని, మార్క సరోజ, వైస్‌ఎంపీపీ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ రాజేందర్ సింగ్, విండో అధ్యక్షుడు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు, వైస్‌ఎంపీపీ కోటేష్, గద్దమీది శ్రీను, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్, నాగభూషణంగౌడ్, నరేష్‌రెడ్డి, చుక్క ఆశిరెడ్డి, వెంకటయ్య, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

చింతల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు



ఆలయంలో హోమాలు చేస్తున్న వేదపండితులు



చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

పెబ్బేరు: రంగాపూర్‌లోని చింతల వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం వేదపండితులతో విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, వేదపారాయణం, చతుస్థానార్చన, మహాకుంభ వాహనము, చక్రాబ్జ మండలారాధన, మూల మన్రహనం, నిత్య పూర్ణాహుతి, శాత్తుమైరై పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదన వితరణ చేశారు. మంగళవారం ధ్వజస్తంభం, గండదీప, బొడ్రాళ్ల పునఃప్రతిష్ఠన కోసం ఘనంగా ఏర్పాట్లు చేశారు.

ధ్వజస్తంభం ప్రతిష్ఠ కోసం విరాళం

రంగాపూర్‌లో చింతల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠ కోసం మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం రూ. 51వేలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆలయ ధ్వజస్తంభం, బొడ్రాళ్లు, గండదీప పునః ప్రతిష్ఠతోత్సవాలు జరుగుతుండడంతో రావుల చంద్రశేఖర్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాంచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, వాసుదేవారెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, రాజశేఖర్, చిరంజీవి, గోవిందు, రాముడు, మాధవరెడ్డి, గోల్డ్ బాలస్వామి, రమేష్, బాలయ్య, ఎల్లగౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేద కుటుంబాలకు వరం



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు

పాన్‌గల్: సీఎం సహాయనిధి పేద కుటుంబాలకు వరం లాంటిదని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని శాగాపూర్‌కు చెందిన భాగ్యమ్మకు రూ. 24 వేలు, పావనికి రూ. 17 వేలు, శైలజకు రూ. 11 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం సహాయనిధి మంజూరుతో పేద కుటుంబాలు కార్పొరేటు ఆస్పత్రులల్లో వైద్యం చేయించుకోగలుగుతున్నారన్నారు. చెక్కులను మంజూరు చేయించిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి, మంజూరుకు కృషి చేసిన మండల ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు హలీమ్ పాష, రామచంద్రుడు, నాగేంద్రం, శ్రీనివాసులు, కాశీనాథ్, సుబ్బయ్య, నర్సింహ, లక్ష్మయ్య, సుల్తాన్, కృష్ణయ్య పాల్గొన్నారు.

విద్యతోనే భవిష్యత్



గోపాల్‌పేట: చదువు మానేసిన బడిబయట విద్యార్థులను వెంటనే పాఠశాలల్లో చేర్పించాలని బుద్దారం కాంప్లెక్స్ సీఆర్పీ అమృత కోరారు. సోమవారం ఆ మె ఆముదాలకుంటకు చెందిన విద్యార్థులను గో పాల్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. ఎవరైనా విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం

పాన్‌గల్: మన ఊరు–మన బడి పథకంలో పూర్తయిన అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని అన్నారం, చింతకుంట ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటాలని హెచ్‌ఎంలకు సూచించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ సత్తయ్య, సర్పంచ్ రాములు, పంచాయితీ కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.